క్లుప్తంగా

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర కాలనీలో జెడ్పీ నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను గురువారం జెడ్పీటీసీ వాకిటిపద్మ అనంతరెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని వెంకటాపురం, గురునాథ్ పల్లి, ,లింగరాజుపెల్లిలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సామ రాం రెడ్డి, ఎస్కె రసూల్, రాములు, ఏర్పుల వెంకటేశం, బాల్ రాజు, సుక్క ముత్యాలు, భాస్కర్, నర్సింహ పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

ఆత్మకూరు(ఎం): ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ మండలంలోని కప్రాయపల్లి నుంచి యాదగిరిగుట్ట వరకు గురువారం పలువురు కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. కాగా పాదయాత్ర బృందానికి మండల కేంద్రంలో పలువురు నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు సామ శ్రీనువాసరెడ్డి, బండ కృష్ణ, బండ అయిలయ్య, కవిడె శేఖర్, ఏనూతల భాస్కర్, నూనెముంతల భిక్షం, కొంగరి రాజు, బొట్ల అనిల్, కొంగరి రామచంద్రు, ప్రభాకరరెడ్డి, మారోజు రాములు, బీసు పవన్, చంద్రయ్య, ముద్దసాని సిద్దులు, హన్మంతు గౌడ్ పాల్గొన్నారు.

మద్దతు ధర చట్టం అమలు చేయాలి

రామన్నపేట : రైతులు పండిస్తున్న పంటలకు కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, విజయభాస్కర్, గాదె నరేందర్, అంజయ్య, పిట్టల శ్రీనివాస్, అంబటి మల్లారెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సంస్థాన్ నారాయణపురం: ధరణి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామ పంచాయతీకి కేటాయించిన భూములు కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, బచ్చనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, కలకొండ సంజీవ, అంజయ్య, శంకరయ్య, నర్సింహ, యాదయ్య, మల్లారెడ్డి, ముత్యాలు , అంజయ్య, రాంరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'రైతు భరోసా'పై అభిప్రాయ సేకరణ

బీబీనగర్: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో గురువారం ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. రైతుభరోసా అమలుపై రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నాగమణి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివారెడ్డి, వైస్ చైర్మన్ బాలకృష్ణగౌడ్, డైరెక్టర్లు సంజీవరెడ్డి, సత్తయ్యగౌడ్, అంజిరెడ్డి, బాల్‌రెడ్డి, మధు పాల్గొన్నారు.

నోటు బుక్స్ పంపిణీ

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలోని కార్మిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పూర్వ విద్యార్థుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సహకారంతో నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఎండీ సలీం, అధ్యక్షుడు పక్కీరు కొండల్ రెడ్డి, సురేష్, సెక్రెటరీ వెంకటేష్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఓరుగంటి రమేష్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన వంగూరి కృష్ణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద మంజూరైన రూ. 2లక్షల చెక్కును గురువారం పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి వెంకటబాలసుబ్రమణ్యం, రమేశ్, ఏలే హరిశంకర్, వేణు, ఎల్లస్వామి, కర్నాటి భార్గవి, గుండు కావ్య, మధుసూదన్ పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ తనిఖీ

గుండాల : మండల కేంద్రంలో బీసీ బాలుర వసతి గృహాన్ని గురువారం మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీఓ దేవిక, ఏఎస్‌వో శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ ధనుంజయ్ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

రాజాపేట : మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కొంగరి రాకేష్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ తెలిపారు. రాకేష్ ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలకు చెందిన మెట్టు హర్షవర్ధన్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. గురువారం పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైన హర్షవర్ధన్‌ను అభినందించారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పోరాడాలి



భువనగిరిటౌన్ : పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



చౌటుప్పల్ : కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న కురుమ సంఘం నాయకులు



భూదాన్‌పోచంపల్లి : దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆలేరురూరల్ : దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న కురుమసంఘం నాయకులు

భువనగిరిటౌన్ : దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. గురువారం సీపీఐ జిల్లా కార్యాలయ ఆవరణలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, దామోదర్ రెడ్డి, రాజయ్య, అశోక్, చెక్క వెంకటేష్, ఇమ్రాన్, ఎలగందుల అంజయ్య, పుట్ట రమేష్, జక్కా దయాకర్ రెడ్డి, సాయి రెడ్డి, చిగుర్ల లింగం, సత్తయ్య పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కార్యాలయంలో..

పట్టణ కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు, దయ్యాల నరసింహ, బండారు నరసింహ, కొండే శ్రీశైలం, కృష్ణ, బాల నరసింహ, భాస్కర్, ఈర్ల ముత్యాలు, సత్యనారాయణ, పాండు, జహంగీర్, బూర్మ శ్రీశైలం, రాజలింగం, రాంబాబు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో..

దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి.శ్యాంసుందర్ సూపరింటెండెంట్ రామారావు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్ : దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని భువనగిరిలో ఏర్పాటు చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు. గురువారం భువననగిరి జగదేవపూర్ చౌరస్తాలో జీఎంపీఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ మాటూరు బాలరాజు, బండారు నర్సింహ, దయ్యాల నర్సింహ, బుడమ శ్రీశైలం, సత్యనారాయణ, కొండె శ్రీశైలం,మద్దెపురం బాలనర్సింహ, పాక జహంగీర్, శ్రీనివాస్, రాజలింగం పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు కృషిచేయాలని బీఆర్ఎస్ నాయకుడు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్, ఓరుగంటి రమేష్, బొమ్మారపు బాల్‌రాజు, ఎస్‌కె యాకూబ్, ఎస్‌కె అహ్మద్, రాములు, మహేష్, లక్ష్మణ్, భిక్షపతి, కొండల్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్రె చంద్రశేఖర్, మోటె శేఖర్, ఒగ్గు మల్లేష్, గవ్వల శేఖర్, కర్రె అనిల్, ఒగ్గు మహేష్, ఉపేందర్, శ్రీధర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోరె భిక్షపతి, అధ్యక్షుడు మజ్జిగ రాంబాబు, నాయకులు కోరె బీరయ్య, మజ్జిగ మల్లయ్య, బండ శివాజీ, జెట్ట చిరంజీవి, జెట్ట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కురుమసంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలె నాగరాజు, చిన్నం బాలరాజు, బండారు నర్సింహ , శ్రీశైలం, చలమందరాజు, రాజేష్, నారి బాలరాజు, శివశంకర్, వెంకటేశ్, నర్సింహ పాల్గొన్నారు.

మోత్కూరు : దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పోరాడాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆయన విగ్రహానికి సీపీఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, జంగ నర్సయ్య, పోచం కన్నయ్య, తాడూరి లక్ష్మినర్సయ్య, తొట్ల యాదగిరి తదితరులున్నారు.

కురుమ సంఘం ఆధ్వర్యంలో..

కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో అరిగె సాయిలు, చేకూరి మల్లేష్, దెండె యాదగిరి, కొల్లు రమేష్, నర్రె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనం వద్ద గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బాల్ద సిద్దులు, భూమండ్ల అశోక్, బచ్చ శ్రీశైలం, పరుశరాములు, జూకంటి మధు, భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ బాలరాజు, చిర్ర రవి, బాల్ద మధు, సిద్దులు, మధు పాల్గొన్నారు.

రాజాపేట : దొడ్డికొమురయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు జూకంటి ప్రవీణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బింగి కరుణాకర్, రేగు సిద్దులు, పుప్పాల నర్సయ్య, గవ్వల సిద్దేశ్వర్, కాకల్ల ఉపేందర్, మాయకోటి రాజు, బాల్ల శ్రీకాంత్, దయ్యాల శ్రీనివాస్, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో కురుమ యువ చైతన్య సంఘం ఆధ్వర్యంలో గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మంగ మల్లేష్, గనం అంజయ్య, కొడూరి అశోక్, నర్సింహ్మ, పర్వతాలు, బీరప్ప, నర్సింహ, బీరయ్య, ఎల్లయ్య, లింగస్వామి, శ్రీశైలం, ఎట్టయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల పట్టణ కార్యదర్శి పగుడాల శివ, సూరిబాబు, కుమార్, కృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకయ్య, కురమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం, ఎగ్గిడి శ్రీను, జూకంటి ఉప్పలయ్య, జల్లి నర్సింహులు, ఎగ్గిడి ఉప్పలయ్య, శ్రీకాం సిద్దులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ఈర్లపల్లి ముత్యాలు, మెరుగు వెంకటేశం, దొడ్డి బిక్షపతి, రాధారపు మల్లేశం,కొమ్ము స్వామి, వేముల నాగరాజు, మొగిలిపాక యాదయ్య, నరసింహ,శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలు ఇప్పించాలి

చౌటుప్పల్ : పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ నారాయణపురం మండలం రా చకొండ రెవెన్యూ పరిధిలోని పీసీతండాకు చెందిన రైతులు గురువారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ శేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ 192, 273సర్వే నంబర్‌లలోని లావాణి పట్టా భూములకు గతంలో పాసుపుస్తకాలు ఉండగా, ధరణి వచ్చాక ఆన్‌లైన్‌లో భూముల వివరాలు కన్పించడం లేదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులందరికీ పాస్‌పుస్తకాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

మోత్కూరు : ఆరోగ్యానికి హాని కలిగించే కోనో కార్పస్ చెట్లను తొలగించాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గూదె మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పాలడుగు గ్రామంలో హరితవనంలో పెరిగిన కో నో కార్పస్ చెట్లను ఆయన పరిశీలించారు. ఆ యన వెంట ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కొంపల్లి గణేష్, నాయకులు ఆళ్ల శివప్రసాద్, కందికట్ల అజయ్, ముక్కాముల అజయ్ ఉన్నారు.

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి ఘన స్వాగతం

భువనగిరిటౌన్ : భువనగిరిలోని న్యూ వివేరా హోటల్ వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్‌లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌పై చెలరేగిన మంటలు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని దాతర్‌పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని పెద్దిరెడ్డిగూడెంలో గల 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌పై గురువారం మంటలు చెలరేగాయి. దీంతో చుట్టుపక్కల రైతులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించారు. ఓవర్ లోడ్ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్‌పై మంటలు చెలరేగినట్లుగా విద్యుత్ అధికారులు భావిస్తున్నారు.

మండల ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకరణ



బొమ్మలరామారం : బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రత్యేక అధికారి జ్యోతి కుమార్



భూదాన్‌పోచంపల్లి : బాధ్యతలు స్వీకరిస్తున్న విద్యాసాగర్



బాధ్యతలు స్వీకరిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి



మోత్కూరు: బాధ్యతలు స్వీకరిస్తున్న యాదయ్య

భువనగిరి రూరల్ : మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి డి.విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ అనురాధ సన్మానించారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధను నియమించినట్లు ఎంపీడీఓ సత్యేంద్ర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆత్మకూరు(ఎం) ప్రత్యేకాధికారిగా రాజారాం

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల ప్రత్యేక అధికారిగా జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. రాజారాం గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు.

మోత్కూరు ప్రత్యేక అధికారిగా పి.యాదయ్య

మోత్కూరు : మోత్కూరు మండల ప్రత్యేక అధికారిగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి.యాదయ్య గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన యాదయ్యను ఎంపీఓ రవూఫ్‌అలీ, సిబ్బంది ప్రభాకర్‌రెడ్డి, కరుణాకర్, రమేష్, నరేష్, నబి తదితరులు శాలువాలు కప్పి సన్మానించారు.

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మండల ప్రత్యేకాధికారిగా జిల్లా చేనేత జౌళిశాఖ ఏడీ విద్యాసాగర్ గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపీడీఓ రాపర్తి భాస్కర్‌తో పాటు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

బొమ్మలరామారం ప్రత్యేకాధికారిగా జ్యోతి కుమార్

బొమ్మలరామారం : మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా గ్రౌండ్ వాటర్ డీటీ జ్యోతి కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంపీఓ శ్రీమాలిని, జ్ఞాన ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల ప్రత్యేకాధికారిగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి జైపాల్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేకాధికారి జైపాల్‌రెడ్డిని, తహసీల్దార్ కృష్ణను పలువురు నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, శ్రావణి, విద్యాసాగర్, కవిత, రాజు, జంగయ్య, యాదయ్య పాల్గొన్నారు.

పాఠశాలలు, కళాశాలల బంద్ ప్రశాంతం



భువనగిరి : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



మోత్కూరు : రాస్తారోకో చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

భువనగిరి : నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ గురువారం ఐక్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ భువనగిరి పట్టణంలో ప్రశాంతంగా జరిగింది. ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల్లో తరగతులను బహిష్కరించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారిపై బైకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా రాజు, అధ్యక్షులు చింతల శివ,రాష్ట్ర కమిటి సభ్యురాలు శివాని,జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్,ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి వినయ్, నాయకులు మసూద్, బుగ్గ ఉదయ్, కార్తీక్, నిహాల్, సతీష్,జలీల్, బన్నీ పాల్గొన్నారు.

వలిగొండ : నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, సుద్దాల సాయి కుమార్ , ఎండి ఫర్దీన్, మైసోల్ల నరేందర్, వంశీ, సుదర్శన్, ఏసోబు, గణేష్, దేవేందర్, కృష్ణ, అనిల్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్రప్రభుత్వం వైఫల్యాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కుమార్, కంబాలపల్లి సాయికుమార్, గట్టు నరేష్, మామిడి నవీన్, నాగరాజు, బూడిద ఆదిత్య, గణేష్, మేకల శివ, సంతోష్, నిఖిల్ పాల్గొన్నారు.

మోటకొండూర్: నీట్ పరీక్ష పేపర్‌ల లీకేజీపై కేంద్రం వహిస్తున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ గురువారం పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిలాల కార్యదర్శి రేగు రమేష్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మధు, ఇప్ప మహేష్, గడ్డం మహేష్, దేవరకొండ కార్తీక్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): నీట్ పరీక్ష లీకేజీపై విచారణ నిర్వహించాలంటూ డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పలు పాఠశాలలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లోడి మహేష్ , నాయకులు గడ్డం హరీష్‌గౌడ్, చేపూరి సోమేశ్వరాసాయి, కందాడి మధు, ఎలిమినేటి సాయి, బొంగు హర్ష, దిగోజు భరత్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మర్రిగూడ : నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు గంగదేవి సాయి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నారి మహేశ్, కుక్క అరుణ్‌కుమార్, నాయకులు జినుకల సురేశ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జగన్ నాయక్ అన్నారు. మండలంలోని విద్యాలయాలను గురువారం బంద్ చేయించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శివ, రాజ శేఖర్, విజయ్ కుమార్,కిరణ్, దామోదర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమంలో పేరబోయిన మహేందర్, వెంకటేష్, అనంతుల నర్సింహ, సంగి అరవింద్ పాల్గొన్నారు.

గుండాల : నీట్ పరీక్ష పేపర్ లీకేజీలను నిరసిస్తూ మండల కేంద్రంలో విద్యార్థి సంఘాల నాయకులు గురువారం పాఠశాలలను బంద్ చేయించారు. కార్యక్రమంలో ప్రదీప్, సాయికిరణ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

'నీట్' పేపర్ లీకేజీపై విచారణ జరపాలి

మోత్కూరు : నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరపాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. గురువారం నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలను బంద్ చేయించి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. నీట్ పరీక్ష ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, బుర్రు అనిల్‌కుమార్, ఉప్పల శాంతికుమార్, నిమ్మల శ్రీను, మత్స్యగిరి, రాహుల్ పాల్గొన్నారు.

ఆర్సీఓను సస్పెండ్ చేయాలి



మోత్కూరు : విద్యార్థులతో మాట్లాడుతున్న లావూడియా రాజు

మోత్కూరు : గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరించలేని ఆర్సీఓను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావూడియా రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరు పట్టణంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ల చారు, ఉడకని అన్నం, నాసి రకం కూరగాయలతో విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారని ఆరోపించారు. అద్దె భవనాలలో సరిరైన వసతులు లేక విద్యార్థులు నేలపై కూర్చుంటున్నారని, డైనింగ్ హాల్‌లో నేలపై కూర్చొని భోజనాలు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మోత్కూరు గురుకుల పాఠశాలలో జరిగిన ఉడికి ఉడకని అన్నం, నీళ్ల చారు ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వంశీ, వరుణ్ తదితరులున్నారు.

చేనేత రుణాలు మాఫీ చేయాలని వినతి

రామన్నపేట : చేనేత సహకార సంఘాలు, కార్మికుల వ్యక్తిగత రుణాలను మాఫీ చేయాలని కో రుతూ టీడీపీ రాష్ట్రకార్యదర్శి రాపోలు నర్సింహ గురు వారం హైదరాబాద్‌లో హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ అదనపు డైరెక్టర్ వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న చేనేతమిత్ర, త్రిఫ్ట్ డబ్బులను కార్మికులఖాతాల్లో జమచేయాలన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

రాజాపేట : మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆ పార్టీకి రాజీనామ చేశారు. రాజీనామా చేసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నక్కీర్త కనకరాజు, ఎస్సీ విభాగం నాయకులు మోత్కుపల్లి ప్రవీన్‌కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాండవుల భానుప్రకాష్ గౌడ్, మాజీ మదర్ డెయిరీ డైరెక్టర్ అర్కాల గాల్‌రెడ్డి ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

భువనగిరి క్రైమ్ : పట్టణంలోని తాతానగర్‌లో 8క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గురువారం ఎస్ ఓ టీ పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం.. తు ర్కపల్లి మండలం మర్రికుంట తండాకు చెందిన దరావత్ ఆనంద్ పట్టణంలోని తాతానగర్‌లో 8 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించగా ఎస్ఓటీ పోలీసలు పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

కొనసాగుతున్న పోరుబాట



ఆత్మకూరు(ఎం) : డబుల్ బెడ్‌రూమ్ కాలనీ పరిసరాలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు(ఎం): సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాన్ని సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు చెరుకు మల్లేశం, గుండబోయిన స్వామి, తుమ్మల సత్యనారాయణరెడ్డి, కందడి వెంకట్‌రెడ్డి, గర్దాసు లింగయ్య, రచ్చ రమేష్, కొంగరి పరుశరాములు పాల్గొన్నారు.

చెరువు కత్వకు మరమ్మతులు చేపట్టాలి

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామ పెద్ద చెరువు కత్వకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్‌చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో చెరువు కట్టపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దడిపల్లి ప్రభాకర్, చంద్రయ్య, చింతకింది సోమరాజ్, లక్ష్మణ్, గంగయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని ఖాజీపేట గ్రామ సమీపంలో పలు చోట్ల గుంతలమయంగా మారిన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండలంలో గుంతలు పడిన ఖాజీపేట్ రోడ్డుపై గురువారం పార్టీ సభ్యులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, మైసయ్య, గణేష్ రెడ్డి, నర్సయ్య గౌడ్, గణేష్, పాల్గొన్నారు.

వలిగొండ : ధ్వంసమైన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం పులిగిల్ల గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, నరసింహ, భిక్షపతి, కొమ్మిడి సత్తిరెడ్డి, వరుకుప్పల యాదయ్య, వేముల చంద్రయ్య శంకరయ్య, వేముల ముత్తయ్య, రవి పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్ గ్రామంలో అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు పల్లపు విజయ్, ఉపాధ్యక్షుడు చిన్నం ఎలందర్ పలువురు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

రాజాపేట: మండల కేంద్రానికి చెందిన వరిమడ్ల సత్యనారాయణ(50) మృతి చెందాడు. సత్యనారాయణకు భార్య నిర్మల, కమార్తె లావణ్య ఉన్నారు. గురువారం సత్యనా రాయణ అంత్యక్రియలు నిర్వహించగా.. ఆయనకు కుమారులు లేకపోవడంతో కుమార్తె లావణ్య తలకొరివి పెట్టింది.

మంత్రికి వినతి

యాదగిరిగుట్ట: పట్టణంలో నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ భవనానికి అనుమతులు లేవని ఆరోపిస్తూ ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి గురువారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. అనుమతి లేకుండా నిర్మాణం చేసిన బీఆర్ఎస్ భవనాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వినియోగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

కోమటి మత్స్యగిరికి సన్మానం

మోత్కూరు : తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మున్సిపల్ కేంద్రానికి చెందిన కోమటి మత్స్యగిరిని గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవిలుమల్లు, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, వెంకటనర్సయ్య, నగేష్, వెంకట్‌రెడ్డి, సతీష్, సతీష్, భిక్షపతి బాబుచారి, నవీన్‌కుమార్, రాకేష్, మర్రి రాము, సంపత్ పలువురు నాయకులు పాల్గొన్నారు.